PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

approved by Govt of INDIA, TELANGANA
DK MEDIA
OUR SERVICES
* NEWS PAPER
* NEWS CHANNEL
* DK GRAPHICS
* DK ADS & PROMOTIONS
* DK PRINTERS
* DK PUBLICATIONS
WE'RE HIRING REPORTERS
for more details: 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 02 సంచిక : 30 శుక్రవారం, ఆగస్టు 28 2026, పేజీలు - 4 వెల : 5 రూ/-

### ఏఐసీసీ పరిధిలో

## కొండా సురేఖ ఎపిసోడ్

ఏ నిర్ణయమైన స్వాగతిస్తాం



**నిజామాబాద్, ఆగస్టు 27:** మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చ ం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరిపైనా కోపాలు, కక్షలు ఉండవని.. కొండా మురళి తనతో ఎలాంటి సంప్రదింపులు జరుప లేదని మహేశ్ స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. స్వాగతిస్తామని చెప్పారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినంత ప్రాధాన్యం ఏ పార్టీ ఇవ్వలేదన్నారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలో రాజీ ఉండదని తేల్చిచెప్పారు. తెలంగాణకు ఏ రకంగానూ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. తనకు నోటీసు అందిందని.. వివరాలు సమర్పిస్తానని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

### నేపాల్‌లో చిక్కుకున్న 23 మంది

## తెలంగాణ వాసుల గుర్తింపు

**హైదరాబాద్:** నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణకు చెందిన 23 మందిని ప్రాథమికంగా గుర్తించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వీరికి సంబంధించిన వివరాలను కేంద్ర విదేశాంగ శాఖకు పంపించినట్లు వెల్లడించారు. నేపాల్‌లో ఉన్న తెలంగాణ ప్రజల భద్రతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటోందని మంత్రి తెలిపారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.నేపాల్ రాజధాని కాఠ్మాండులోని భారత రాయబార కార్యాలయంతో పాటు నేపాల్ అధికారులతో కూడా రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్కడ చిక్కుకున్న తెలంగాణ వాసుల పరిస్థితి, వారి భద్రతకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు.ప్రత్యేక హెల్ప్‌లైన్, కంట్రోల్ రూమ్‌తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్, కోఆర్డినేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలోనూ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నేపాల్‌లో చిక్కుకున్న వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. బాధితుల కుటుంబాలకు అవసరమైన సమాచారం అందించేందుకు, సహాయక చర్యలను సమన్వయం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా పనిచేస్తోందని చెప్పారు. నేపాల్‌లో ఇంకా ఎవరైనా తెలంగాణకు చెందిన వారు చిక్కుకుని ఉంటే వారి వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని మంత్రి



కోరారు. బాధితుల వివరాలు అందిన వెంటనే వారి పరిస్థితిని తెలుసుకుని అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.ప్రస్తుతం మన దేశంలో విపత్తుల గురించి సమాచారం, అప్రమత్తం అందించే వ్యవస్థలు ఎలా ఉన్నాయి?ఒకప్పటితో పోల్చితే ఇప్పుడు చాలా ముందస్తుగానే విపత్తుల గురించి తెలుసుకోగలుగుతున్నాం. దేశాల మధ్య సమన్వయంతో కలిసి అప్రమత్తం చేసుకొని, పరస్పరం సహాయం చేసుకుంటే ఇంకా వేగంగా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.పర్వత ప్రాంతాల్లో వరద విపత్తులకు హైడ్రో ప్రాజెక్టులు, వంతెనలు, రోడ్లు కారణమవుతాయా?హైడ్రో ప్రాజెక్టులతో నీటిని ఆపుతాం. రోడ్ల నిర్మాణం ద్వారా నీటి ప్రవాహాన్ని మళ్లిస్తాం. ఇలా చేయడం వల్ల రిజర్వాయర్లకు నీటి ఒత్తిడి ఎక్కువవుతుంది. ఫలితంగా అక్కడి భూమి లోపలి పొరలు కరిగిపోవడం, కుంగిపోవడంతో జలాశయాలు తెగిపోతాయి. దీంతో ఒక్కసారిగా వరదలు సంభవిస్తాయి. డ్యామ్?లు, రోడ్ల నిర్మాణం ద్వారా ప్రకృతిపై ప్రభావం పడుతుంది. ఇది విపత్తుగా మారి రిజర్వాయర్ల మీద కూడా ప్రభావం చూపుతుంది. రెండు పరస్పరం నష్టం చేసుకునే అవకాశం ఉంది.భవిష్యత్తులో మన దేశానికి ఇలాంటి విపత్తులు రాకుండా ఉండాలంటే ఎలాంటి చర్యలు చేపట్టాలి?సాధ్యమైనంత వరకు నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పర్వత ప్రాంతాల్లో నీరు స్వేచ్ఛగా ప్రవహించేలా తగిన ఏర్పాట్లు చేయాలి. ప్రభావిత ప్రాంతాలకు ఎగువ, దిగువన ఉండే వారితో సమన్వయం కలిగి ఉండాలి. ముందస్తుగా విపత్తులను పసిగట్టి, అక్కడి ప్రజలకు దాని గురించి అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలి. ప్రవాహ ఉద్ధృతి ఎక్కువగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలి. ఒకవేళ అలాంటి ప్రదేశాల్లో నివసిస్తే విపత్తు నిర్వహణలో పాల్గొనేలా శిక్షణ పొంది ఉంటే మంచిది.

### తెలంగాణలో జనగణనకు

## గెజిట్ నోటిఫికేషన్




**హైదరాబాద్:** తెలంగాణలో జవఅంబం 2027కు సంబంధించి ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను మరోసారి ప్రచురించాలని ఆదేశించింది. ఈ మేరకు ఆగస్టు 29న తెలంగాణ గెజిట్‌లో నోటిఫికేషన్ ప్రచురించనున్నారు. జవఅంబం 2027లో భాగంగా ప్రజలకు సంబంధించిన మొత్తం 40 రకాల వివరాల సేకరణకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.వ్యక్తిగత వివరాల నమోదు జనగణనలో భాగంగా ప్రతి వ్యక్తికి సంబంధించిన ప్రాథమిక వివరాలను సేకరించనున్నారు. ఇందులో పేరు, వయస్సు, లింగం, వైవాహిక స్థితి వంటి వివరాలు ఉంటాయి. అలాగే కులం, మతం, ఎస్సీ, ఎస్టీ తదితర వివరాలను కూడా నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. విద్యార్హతలు, ఉద్యోగం, వృత్తి తదితర వివరాలను కూడా జనగణనలో నమోదు చేయనున్నారు. ఒక వ్యక్తి ఏ రంగంలో పనిచేస్తున్నారు? వారి వృత్తి ఏమిటి? వంటి అంశాలను కూడా సేకరించనున్నారు.వలసల వివరాలపై ప్రత్యేక దృష్టిప్రజల వలసలకు సంబంధించిన సమాచారాన్ని కూడా జవఅంబం 2027లో నమోదు చేయనున్నారు. వ్యక్తి పుట్టిన ప్రదేశం, ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారు, గతంలో ఎక్కడ నివసించారు వంటి వివరాలను సేకరించనున్నారు. బ్యాంక్ ఖాతాలు, మొబైల్ నంబర్ వంటి వివరాల సేకరణకు కూడా అవకాశం కల్పించారు. అదేవిధంగా ఆధార్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ వంటి గుర్తింపు పత్రాల వివరాలను నమోదు చేసే అవకాశం ఉంటుందని గెజిట్‌లో పేర్కొ న్నారు.

## ధాన్యం నిల్వకు తెలంగాణ సర్కార్ భారీ ప్లాన్




**హైదరాబాద్:** తెలంగాణలో పెరుగుతున్న వరి ఉత్పత్తి, ధాన్యం సేకరణకు అనుగుణంగా ఆధునిక నిల్వ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఆధునిక ధాన్య సైలోలను నిర్మించనున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.పౌరసరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి ఈ అంశాలపై చర్చించారు. భవిష్యత్‌లో ధాన్యం నిల్వ అవసరాలను తీర్చేందుకు సంప్రదాయ గోదాములపై మాత్రమే ఆధారపడటం సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. కొత్తగా నిర్మించే సైలోల ద్వారా అదనంగా 5 నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల శాస్త్రీయ నిల్వ సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.రబీలో 90 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు సన్నద్ధతరానున్న రబీ సీజన్‌లో రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం సేకరించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. దీనికి అనుగుణంగా ముందస్తు నిల్వ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. తక్షణ అవసరాల కోసం సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వద్ద సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం మాత్రమే ఉందని అధికారులు మంత్రికి వివరించారు.

### హనుమకొండలో మాజీమంత్రి

## హరీశ్‌రావు అరెస్టు




**హనుమకొండ, ఆగస్టు 27:** జిల్లాలోని కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీఎన్జీవోలు చేపట్టిన ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే పోలీస్ వాహనం ఎక్కేందుకు మాజీ మంత్రి నిరాకరించారు. కాలినడకనే పోలీస్‌స్టేషన్ వెళ్లారు. కలెక్టరేట్ నుంచి సమీపంలోని పోలీస్ స్టేషన్ వరకూ హరీశ్ రావు కాలినడకన వెళ్లారు. మాజీ మంత్రి అరెస్ట్‌కు నిరసనగా సుబేదారి పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించారు. మాజీ మంత్రిని వెంటనే విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో సుబేదారి పోలీస్ స్టేషన్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది.కాంగ్రెస్ ప్రభుత్వంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావాలంటే 15 శాతం కమిషన్ ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు మెరు గైన ఇవ్వాలని, పెండింగ్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రభుత్వం లో ఉపము ఖ్యమంత్రి భట్టిని కలవాలంటే సెల్‌ఫోన్ కూడా అనుమతి ఇవ్వడం లేదన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసింది ఆరోపించారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగు లు, విద్యా ర్థులు రోడ్డెకుతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

### నేపాల్ వరదల్లో 288 మంది

## భారతీయులు గల్లంతు

**న్యూ ఢిల్లీ :** నేపాల్‌లో సంభవించిన భయానక వరదల ప్రభావం తీవ్రంగా కొనసాగుతోంది. ఈ విపత్తులో 288 మంది భారతీయులు గల్లంతైనట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) గురువారం వెల్లడించింది. వీరిలో జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు పర్యాటక బృందాలకు చెందిన వారు కూడా ఉన్నారని తెలిపింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ వివరాలను వెల్లడించారు. గల్లంతైన భారతీయుల ఆచూకీ కోసం నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని చెప్పారు.గల్లంతైన వారిలో 73 మంది భారతీయులు త్రిశూలి-1 జలవిద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తున్నట్లు రణధీర్ జైస్వాల్ తెలిపారు. వీరి ప్రస్తుత పరిస్థితిపై మరింత సమాచారం తెలుసుకునేందుకు కాఠ్‌మాండులోని భారత రాయబార కార్యాలయం ప్రాజెక్టు అధికారులతో సంప్రదింపులు జరుపుతోందని చెప్పారు. నేపాల్ వరదల్లో చిక్కుకున్న తమిళనాడుకు చెందిన 21 మంది భారతీయులను సురక్షితంగా రక్షించినట్లు తెలిపారు. వీరిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే టిబెట్‌లోని 200 మంది భారతీయులు సాయం కోరినట్లు చెప్పారు. వరదల ప్రభావం,




రాకపోకలు, కమ్యూనికేషన్ సమస్యల నేపథ్యంలో వారు సహాయం కోసం భారత అధికారులను సంప్రదించినట్లు తెలిపారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని జైస్వాల్ స్పష్టం చేశారు. ఈ కష్టకాలంలో భారత్ నేపాల్‌కు అండగా నిలుస్తోంది' అని పేర్కొన్నారు. నేపాల్ ప్రభుత్వం కోరే అవసరాలకు అనుగుణంగా సహాయక చర్యలను మరింత విస్తరిస్తామని తెలిపారు.

### తుమ్మిడిహెట్టి ఆనకట్ట అంశం - సెప్టెంబర్ 1న సమావేశం ఏర్పాటు చేసిన కేంద్రం

**హైదరాబాద్:** ప్రాణహిత నదిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన తుమ్మిడిహెట్టి ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, అంతర్రాష్ట్ర అంశాలపై వచ్చే నెల ఒకటో తేదీన దిల్లీలో కీలక సమావేశం జరగనుంది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో తెలంగాణ నీటి పారుదల, మహారాష్ట్ర జల వనరుల శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటారు.తుమ్మిడిహెట్టి ఆనకట్టపై 2 రాష్ట్రాలతో సంప్రదింపులు : తుమ్మిడిహెట్టి ఆనకట్ట విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మే 26వ తేదీన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్?కు లేఖ రాసి, రెండు రాష్ట్రాల మధ్య సమావేశం ఏర్పాటు చేసి పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం సూచించాలని కోరారు. తుమ్మిడిహెట్టి ఆనకట్టపై రెండు రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాలని కేంద్ర జలసంఘం ఛైర్మన్‌కు కేంద్ర జలశక్తి శాఖ ఆదేశించింది. భవన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

## భారత అథ్లెట్ల నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందా

### ■ 2036 ఒలింపిక్స్‌కు సిద్ధమవ్వాలి



**న్యూ ఢిల్లీ :** యువతను పాడుచేస్తున్న డ్రగ్స్ వ్యసనానికి వ్యతి రేకంగా పోరాడటంలో క్రీడలు ఒక అద్భుతమైన ఆయుధంగా పనిచేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. క్రీడలు జీవితాలను ఎలా మార్చగలవో చెప్పడానికి మన పారా అథ్లెట్లు ఒక ఉదాహరణ అని, వారి నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని అన్నారు. క్రీడల పట్ల తన దృక్పథం కేవలం పతకాలు సాధించడం మాత్రమే కాదని, దేశ నిర్మాణ ప్రక్రియలో వాటిని ఒక అంతర్భాగంగా మార్చడమేనని పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన ఖేలో ఇండియా డైలాగ్‌లో మోదీ వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. ఇందులో వివిధ ప్రాం తాల నుంచి వందలాది మంది క్రీడాకారులు, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు." ఒలింపిక్స్‌లో అనేక రకాల క్రీడలు ఉంటాయి. కానీ భారతీయ జట్లు వాటిలో కనీసం సగం విభాగాల్లో కూడా పాల్గొనడంలేదు. ఇదొక చేదు నిజం. ఎందుకంటే, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మొత్తం 32 క్రీడా విభాగాలలో భారత్ కేవలం 16 విభాగాల్లో మాత్రమే పాల్గొంది. మొత్తం పతకాల సంఖ్యలో గణనీయమైన భాగానికి మనం పోటీనే పడటం లేదు. దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ప్రపంచంలోని ఇతర దేశాలు క్రీడల్లో పతకాలు సాధిస్తుంటే, మనం కనీసం వాటిలో పాల్గొనడం కూడా లేదు. పతకాల సంఖ్యను పెంచుకోవాలంటే సంబంధిత క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలి.

# బెనిఫిట్స్ ఇవ్వడంలో నిర్లక్ష్యం ఎందుకు

- పిఆర్సి అమలు చేయాలి
- పెండింగ్ బిల్స్ ను విడుదల చేయాలి
- జేఏసీ నాయకుల డిమాండ్
- కలెక్టరేట్ వద్ద మహాధర్నా సక్సెస్






**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** మాకు రావాల్సిన బెనిఫిట్స్ తక్షణమే చెల్లించాలని పలువురు ఉద్యోగులు డిమాండ్ చేయడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బిల్స్ను వెంటనే విడుదల చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గత ప్రభుత్వం కూడా బెనిఫిట్స్ ఇవ్వడంలో నిర్లక్ష్యం చూపిందన్నారు కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా స్పందించి మా బెనిఫిట్స్ మాకు ఇవ్వాలని వేడుకున్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రక్కనున్న ధర్నా చౌక్ వద్ద తెలంగాణ ఉద్యోగులు గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు కార్మికులు అండ్ పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటి కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొని తమ గోడును వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా టీజేఈ జేఏసీ జిల్లా చైర్మన్ అమరనేని రామారావు, కన్వీనర్ సంగం వెంకట పుల్లయ్యలు మాట్లాడుతూ పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేకుంటే దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. 2వ పిఆర్సి అమలు చేయడంతో పాటుగా ఆరు డిఏలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలన్నారు. ఉద్యోగుల పెండింగ్ బిల్స్ 2000 కోట్లు ప్రతి నెల విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల హెల్త్ స్కీంను పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం అవుతుందన్నారు. వచ్చే నెల కూడా హైదరాబాదులో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి..**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల న్యాయపరమైన దీర్ఘకాలిక డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్ట్రియాల్ ఉద్యోగుల సంఘం ఇచ్చిన రాష్ట్రవ్యాప్త ధర్నా కార్యక్రమాల పిలుపులో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ఎదుట పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగులు చేపట్టిన మహాధర్నాకు ఆయన హాజరై సంపూర్ణ సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని అలాంటి వారి సమస్యలను పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. 2వ పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేసి ఉద్యోగులను ఆదుకోవాలని కోరారు. ఉద్యోగుల జీవితాలకు భద్రత లేని సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని, పూర్తిస్థాయి ఉద్యోగుల ఆరోగ్య పథకం( ఈహెచ్ఎస్)ను పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఉద్యోగుల న్యాయ మైన హక్కుల సాధన పోరాటాలకు సిపిఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలు పలువురు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో
# గంజాయి రాయుళ్లు




- డీ-అడిక్షన్ సెంటర్కు తరలింపు
- ముత్తుపదార్థులకు దూరంగా ఉండాలి
- త్రీటౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** కొత్తగూడెం త్రీ టౌన్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు గుర్తించి గురువారం అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన ఇద్దరు వ్యక్తులపై చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసి వారిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. మత్తు పదార్థాల వినియోగం నుంచి వారిని బయటకు తీసుకువచ్చి సాధారణ జీవన విధానంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు వారిని డీ-అడిక్షన్ సెంటంకు తరలించినట్లు ఎస్హెచ్ఓ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్హెచ్ఓ ఇంద్రసేన రెడ్డి మాట్లాడుతూ యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రులు తమ పిల్లలకు అవగాహన కల్పించాలని వారి ప్రవర్తనపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రయం సరఫరా రవాణా వినియోగానికి పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు బానిసైన వారిని కేవలం శిక్షించడం మాత్రమే కాకుండా అవసరమైన సందర్భాల్లో చికిత్స పునరావాసం అందించడం ద్వారా వారిని తిరిగి సాధారణ జీవన విధానంలోకి తీసుకురావడానికి పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు పోలీ సులకు సహకరించాలని, గంజాయి లేదా ఇత ర మత్తు పదార్థాల అక్రమ విక్రయం సరఫరా లేదా వినియోగానికి సంబంధించిన సమా చారం ఉంటే వెంటనే పోలీసులకు తెలి యజేయాలని ఎస్హెచ్ఓ ఇంద్రసేన రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఎత్తిపోతల పథకం ప్రారంభానికి సిద్ధం

- ప్రారంభించనున్న రాష్ట్ర మంత్రులు
- హెలిపాడ్ ఎత్తి పోతల పథకం కెనాల్ సభా స్థలాన్నీ పరిశీలించిన కలెక్టర్ అంకిత్
- పనులన్నీ సకాలంలో పూర్తిచేయాలి
- పినపాక ఎమ్మెల్యే పాయంతో కలిసి
- అధికారులకు సూచనలు కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** ఖమ్మం జిల్లా అశ్వాపురం మండలంలోని మారెళ్లపాడు ఎత్తి పోతల పథకం ఈనెల 29న శనివారం ప్రారంభించనున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు భారీ మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు హాజరుకానున్నారు. సీతారామా ప్రాజెక్టుకు అనుసంధానంగా నిర్మించిన మారెళ్ల పాడు ఎత్తిపోతల పథకం పనులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లతో కలిసి గురువారం పరిశీలించారు. ముందుగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు భద్రాద్రి జిల్లా చేరుకునే అశ్వాపురం మండలంలోని బీజీ కొత్తూరు ప్రాంతంలోని హెలిపాడ్ ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించారు. ఈ ప్రాంతంలో కొనసాగుతున్న పనులపై సలహాలు, సూచనలు అదికారులకు తెలియజేశారు. అదేవిధంగా మంత్రులు ప్రారంభించనున్న సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో మారెళ్లపాడు ఎత్తి పోతల పథకం కెనాల్, గొంది గూడెం-జీకొత్తూరు పల్లె ప్రకృతి ముందుగల ప్రాంతంలోనిసభా స్థలాన్నీ పరిశీలించారు. ఈ క్రమంలో అక్కడ కొనసాగుతున్న పనులను త్వరితగదిన పూర్తి చేయాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. పథకం ప్రారంభోత్సవ సందర్భంగా పనులతీరు మంత్రుల పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడారు. మంత్రుల పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ వసతులు కల్పించాలని పేర్కొన్నారు.

సీతారామ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి రైతుల కు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట నీటిపారుదల శాఖ సీఈ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ వెంక టేశ్వరరావు, డీఈ శ్రీనివాస్, వివిధశాఖలఅధికారులుసిబ్బం పాల్గొన్నారు.

## గిరిజనుల సంస్కృతి
# సంప్రదాయాలకు ప్రతీక తీజ్



**తొర్రూరు, విశాలజ్యోతి:** లంబాడ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని తొర్రూరు ఎస్సై మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గిరిజన తండాలతో తీజ్ పండుగ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. వెలికట్ట శివారు ఈదులకుంట తండాలో గిరిజనులు జరుపుకున్న తీజ్ పండుగ వేడుకల్లో ఎస్సై మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం తండవాసులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తండావాసులు తీజ్ పం డుగను ఘనంగా జరుపుకోవడం అభినందనీ యమన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్క నాటి పర్యా వరణ పరిరక్షణను కాపాడుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు రజిని బానోత్, మాలోత్ మౌనిక సంతోష్, బానోత్ విద్యాసాగర్, తండావాసులు మాలోత్ వెంకన్న, రామచంద్రు, తేజ నాయక్, బానోత్ నారాయణ, మాలోత్ శీను, దిలీప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాముల భయానికి భరోసా

- మున్నా స్నేక్ క్యాచర్కు ఘన సన్మానం
- 5 వేల నగదు బహుమతి అందజేత
- ప్రజల భద్రతతో పాటు వన్యప్రాణుల సంరక్షణకు కృషి..



**నిజామాబాద్ జిల్లా, విశాలజ్యోతి:** పాము కనిపిస్తే చాలు.. భయంతో దానిని చంపేందుకు ప్రయత్నించడం సాధారణంగా కనిపిస్తుంటుంది. అయితే పాములను హతమార్చకుండా సురక్షితంగా పట్టుకుని, ప్రజలకు ప్రమాదం కలగకుండా వాటిని జనావాసాలకు దూరంగా తరలిస్తూ వన్యప్రాణుల సంరక్షణకు తనవంతు కృషి చేస్తున్న మున్నా అలియాస్ సర్వర్ సేవలకు నిజామాబాద్ జిల్లాలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. నందిపేట్, డొంకేశ్వర్ మండలాల పరిధిలో పాము కనిపించిన సమాచారం అందిన వెంటనే స్పందిస్తూ వివిధ రకాల పాములను సురక్షితంగా పట్టుకోవడంలో ఆయన చూపుతున్న నైపుణ్యాన్ని స్థానికులు అభినందిస్తున్నారు.

**ప్రజలకు రక్షణ.. పాములకు ప్రాణరక్షణ**

పాము కనిపించినప్పుడు భయాందోళనలకు గురై దానిని చంపకుండా, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ శిక్షణ పొందిన వ్యక్తుల సహాయంతో సురక్షితంగా తరలించాలని మున్నా సూచిస్తున్నారు. మనిషికి హాని కలగకుండా, పాముకు ప్రాణహాని జరగకుం డా జాగ్రత్తలు తీసుకుంటూ వాటిని సురక్షిత ప్రాంతాల్లో విడిచిపెట్టడం తన సేవా లక్ష్యమని ఆయన చెబుతున్నారు.

**సేవలకు గుర్తింపుగా సన్మానం**

మున్నా అందిస్తున్న సేవలను గుర్తించిన డొంకేశ్వర్ గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్, డైరెక్టర్ భరత్రెడ్డి గురువారం ఆయనను ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన అనంతరం రూ.5 వేల చెక్కును నగదు బహుమతిగా అందజేశారు.

**ఈ సందర్భంగా భరత్రెడ్డి మాట్లాడుతూ..**

ప్రజల భద్రతతో పాటు పాముల సంరక్షణకు మున్నా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాము కనిపించినప్పుడు ఎవరూ స్వయంగా దానిని పట్టుకునేందుకు లేదా చంపేందుకు ప్రయత్నించకుండా, నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు.

**పాము కనిపిస్తే సమాచారం ఇవ్వండి.. ప్రాణాలను కాపాడండి**

ఈ సందర్భంగా మున్నా అలియాస్ సర్వర్ మాట్లాడుతూ.. పాము కనిపించినప్పుడు భయంతో దానిని చంపకుండా తనకు సమాచారం అందించాలని కోరారు. ఇందుకోసం 73969 69617 నంబర్కు సమాచారం అందిస్తే వీలైనంత త్వరగా స్పందించి పామును సురక్షితంగా తరలించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రాణం తీయడం కాదు.. ప్రాణం కాపాడటమే నా లక్ష్యం అని పేర్కొన్న ఆయన, పాములతో పాటు ఇతర వన్యప్రాణుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంగాల్సిన అవసరం ఉందన్నారు.

**యూట్యూబ్ ఛానల్కు ఆదరణ కోరుతూ..**

తన సేవలకు సంబంధించిన కార్యక్రమాలు, పాముల రక్షణకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు “మున్నా స్నేక్ రెస్క్యూ” పేరుతో యూట్యూబ్ ఛానల్ను నిర్వహిస్తున్నట్లు మున్నా తెలిపారు. ఛానల్ను సబ్స్క్రైబ్ చేసి తన సేవలకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. తన నైపుణ్యాన్ని గుర్తించి అధికారులు, సంబంధిత శాఖలు ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం, సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

**అవగాహనే అసలైన రక్షణ**పాము కనిపించిన ప్రతిసారీ దానిని చంపడం పరిష్కారం కాదని, ప్రజల భద్రతను కాపాడు తూనే వన్యప్రాణుల ప్రాణాలను రక్షించే విధానం అవసరమని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో మున్నా చేస్తున్న సేవ లు ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు మనిషి--వన్యప్రాణి సహజీవనానికిఅభినందిస్తున్నారు.

## తెలంగాణ ఉద్యోగ సంఘాల
# మహా ధర్నా కు సంపూర్ణ మద్దతు




**హనుమకొండ, విశాలజ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల ముందు చేపట్టిన మహాధర్నా కు పి.డి.ఎస్.యు. సంపూర్ణ మద్దతు తెలియజేసింది. గురువారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్ ముందు తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నాలో పి.డి.ఎస్.యు. ప్రతినిధి బృందం పాల్గొని సంఘీభావం, సంపూర్ణ మద్దతు తెలియజేసింది. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉద్యోగస్తుల అభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే సిపిఎస్ ను రద్దుచేసి, ఓపిఎస్ ను అమలు చేయాలని, ఉద్యోగస్తుల 2వ పీఆర్సీ ని వెంటనే అమలు చేయాలని, ఉద్యోగస్తుల 6 డీఏ లను వెంటనే విడుదల చేయాలని, నూతన ఈహెచ్ఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, వరంగల్- హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్ పి. అనూష, వంశీ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

PRGI No: TGBIL/25/A0946
సమగ్ర తెలుగు దినపత్రిక

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ జట్టు ఎంపిక

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, విశాలజ్యోతి:** గోలేటి గ్రామంలోసింగరేణి గ్రౌండ్లో బాల్ బ్యాడ్మింటన్ అండర్-14 బాల బాలికల ఎంపిక జరిగాయి. ఈ పోటీలు 28 నుండి 30 వరకు మెదక్ జిల్లాలో బీహెచ్ఈఎల్ జరుగు అంతర్ జిల్లాల పోటీలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, ముఖ్య అతిథి డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు హాజరై, వారు మాట్లాడుతూ పిల్లల క్రమశిక్షణతో ఆడి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాట్మింటన్ పథకాలు సాధించి గెలుచుకొని రావాలని కోరినారు పిల్లలందరూ క్రమశిక్షణతో , ఆడి మన జిల్లాకు మంచి పేరు తేవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ అంతర్జాతీయ స్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో గోల్డ్ మెడల్ తెచ్చి, బాల్ బ్యాట్మింటన్ క్రీడతో టి పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగం సాధించిన స్వప్నకు సన్మానించారు. అంతర్జాతీయ బాల్ బ్యాట్మింటన్ క్రీడాకారిని



శ్రావణి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఈ స్వామిరాజు, జిల్లా ఒలంపిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ నారాయణ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాట్మింటన్ ప్రధాన కార్యదర్శి ఎస్ తిరుపతి, జిల్లా అసోసియేషన్ సభ్యులు మారిన వెంకటేశ్వర్లు, బి మహేందర్, ఎం చందర్ ఎల్ హరిలాల్, గుజ్జ మల్లేష్, కే మల్లేష్, కోట సుధాకర్,బిజెపి నాయకులు గుల్పం చక్రపాణి రాంబాబు సొల్లు, లక్ష్మి , ఏఐటీయూసీ నాయకులు మాంం శ్రీనివాస్, కే కిరణ్, క్రీడాకారులు నరేష్, గోపాల్, శ్రీకాంత్, సూర్య,తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల బకాయిలపై బీజేవైఎం లడాయి

- సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం
- 40 లక్షల మంది విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి.
- జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్,
- రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు డిమాండ్



**వరంగల్ , విశాలజ్యోతి:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల అవలంబిస్తున్న నిరంకుశ వైఖరిని నిరసిస్తూ భారతీయ జనతా యువ మోర్చా వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం కాశీబుగ్గ జంక్షన్లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీఇంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నేతలు మండిపడ్డారు. నిరంకుశ పాలన సాగిస్తూ విద్యా వ్యవస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ధ్వజమెత్తారు. బకాయిలు అందక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పెండింగ్లో ఉన్న 40 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల శ్రవణ్, ఆడెపు రవిరామ్, మున్నా, మహేంత్, అభి మరియు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, జిల్లా నాయకులు అంకాల జనార్ధన్, ఇను ముల అరుణ్, మండల అధ్యక్షులు విప్ప సుధాకర్ మరియు బిజెవైఎం కార్య కర్తలు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ మండల కమిటీ ఎన్నిక

**తొర్రూర్ , విశాలజ్యోతి:** తొర్రూర్ డివిజన్ కేంద్రంలో నిర్వహించిన ఏఐటీయూసీ కార్యవర్గ సమావేశంలో ఏఐటీయూసీ తొర్రూరు మండల అధ్యక్షులు ఘనపురం లక్ష్మణ్, కార్యదర్శిగా పేరబోయిన కిరణ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి.అజయ్ సారధి నూతన కమిటీని ప్రకటించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యొక్క మండల అధ్యక్ష కార్యదర్శుల పదవులు మమ్ముల ఎన్నుకోవడం జిల్లా కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ యొక్క పదవులను మాపై బాధ్యతతో ఇచ్చినందుకు కార్మిక సంఘాన్ని అలోపితం చేస్తూ మాపై నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతతో నడుచుకుంటమని అలాగే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాల రాస్తుందని కార్మిక సంక్షేమాన్ని పక్కనపెట్టి యాజమాన్యాలకు లాభాలు చేకూర్చేలా 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 కార్మిక కోడ్లను రావడం దారుణం అన్నారు 8 గంటల పని దినాల చట్టాన్ని పక్కన పెట్టి 12 గంటలు పెంచే కుట్టడం చేస్తుందని అన్నారు.



# ప్రీ డయాబెటిస్ సమస్య ఉందా ఉదయం అల్పాహారం కీలకం ఎందుకంటే


ప్రీడయాబెటిస్ ఉన్నవారు ఉదయం తీసుకునే అల్పాహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. రోజును సరైన ఆహారంతో ప్రారంభించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడమే కాకుండా, రోజంతా శక్తి స్థాయిలను స్థిరంగా ఉంచుకోవచ్చు. ముఖ్యంగా అధికంగా శుద్ధి చేసిన కార్బొహైడ్రేట్లకు బదులుగా ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న ఆహారాన్ని ఎంచుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఉదయం నిద్రలేచిన వెంటనే కొందరిలో రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీనిని డాన్ ఫినామినన్ గా పేర్కొంటారు. కార్టిసాల్, గ్రోత్ హార్మోన్ల ప్రభావంతో తెల్లవారుజామున సహజంగానే రక్తంలో చక్కెర పెరుగుతాయి. అందువల్ల ఉదయం తీసుకునే మొదటి భోజనం రోజంతా శరీరంలోని మెటబాలిక్ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండే అల్పాహారం తీసుకోవడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు స్థిరంగా ఉండటానికి, మధ్యాహ్నం సమయంలో శక్తి ఒక్కసారిగా తగ్గిపోకుండా ఉండటానికి సహాయపడుతుంది.

**జీర్ణక్రియ నెమ్మదిగా సాగేలా..**

ప్రీడయాబెటిస్లో శరీరంలోని కండరాలు, కొవ్వు కణజాలం, కాలేయంలోని కణాలు ఇన్సులిన్కు తక్కువగా స్పందిస్తాయి. ఫలితంగా రక్తంలోని గ్లూకోజ్ను నియంత్రించేందుకు ప్యాంక్రియాస్ ఎక్కువ ఇన్సులిన్ను విడుదల చేయాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో వైట్ బ్రెడ్, చక్కెర కలిపిన సిరియల్స్, ప్యాకెట్ జ్యూస్ వంటి శుద్ధి చేసిన కార్బొహైడ్రేట్లు అధికంగా ఉండే అల్పాహారం తీసుకుంటే రక్తంలో చక్కెర వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. దీనికి బదులుగా కాంప్లెక్స్ కార్బొహైడ్రేట్లు, ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగిన సమతుల్యమైన అల్పాహారం తీసుకోవడం మంచిది. ఇలాంటి ఆహారం జీర్ణక్రియను నెమ్మదింపజేసి గ్లూకోజ్ రక్తంలోకి నెమ్మదిగా విడుదలయ్యేలా చేస్తుంది. దీనివల్ల అల్పాహారం తర్వాత మాత్రమే కాకుండా, ఆ తర్వాత తీసుకునే భోజనాల సమయంలో కూడా రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడే సెకండ్ మీల్ ఎఫెక్ట్ ఏర్పడుతుంది.

**ప్రోటీన్లు, ఫైబర్ కీలకం..**

ప్రీడయాబెటిస్ ఉన్నవారు తమ అల్పాహారంలో మూడు ముఖ్యమైన అంశాలను చేర్చేలా



చూసుకోవాలి. మొదటిది అధిక నాణ్యత కలిగిన ప్రోటీన్. రోజువారీ అల్పాహారంలో సుమారు 20 నుంచి 30 గ్రాముల ప్రోటీన్ ఉండేలా చూసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలుగుతుంది. రెండోది కరిగే, పులియబెట్టే ఫైబర్. సుమారు 8 నుంచి 10 గ్రాముల ఫైబర్ కార్బొహైడ్రేట్ల శోషణను నెమ్మదింపజేయడంతోపాటు పేగుల్లోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాకు మద్దతు ఇస్తుంది. మూడోది ఆరోగ్యకరమైన మోనోఅన్శాచురేటెడ్ కొవ్వులు. ఇవి శరీర కణాలు ఇన్సులిన్కు స్పందించే విధానానికి సహాయపడతాయి. గుడ్లతో తయారు చేసిన కూరగాయల స్క్రాంబుల్ మంచి అల్పాహార ఎంపికగా ఉంటుంది. గుడ్లలో కార్బొహైడ్రేట్లు తక్కువగా ఉండటంతోపాటు నాణ్యమైన ప్రోటీన్, కోలిన్ వంటి పోషకాలు ఉంటాయి. రెండు గుడ్లను పాలకూర, టమాటాలు వంటి కూరగాయలతో కలిపి తీసుకోవచ్చు. దీనికి కొద్దిగా అవకాడో జోడించడం ద్వారా ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా లభిస్తాయి. అయితే పరిమాణాన్ని నియంత్రించడం ముఖ్యం.

**వేటిని తీసుకోవాలి..**

ఇన్స్టంట్ ఓట్స్కు బదులుగా స్టీల్-కట్ ఓట్స్ను ఎంచుకోవచ్చు. వీటిలో సహజమైన ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా బీటా-గ్లూకాన్ అనే కరిగే ఫైబర్ గ్లూకోజ్ ప్రతిస్పందనను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఓట్స్కు ఒక టేబుల్స్పూన్ చియా గింజలు, కొద్దిగా దాల్చిన చెక్కను జోడించవచ్చు. చియా గింజల ద్వారా ఫైబర్, ఒమెగా-3 కొవ్వు ఆమ్లాలు లభిస్తాయి. చక్కెర కలపని గ్రీక్ యోగర్ట్ లేదా పెరుగు కూడా మంచి ఎంపిక.

# ఒకే రకమైన నొప్పిని వ్యక్తులు వేర్వేరుగా అనుభవిస్తారు ఎందుకని నొప్పి ఏ విధంగా ఉంటుంది

ఒకే రకమైన గాయం ఇద్దరికి అయినప్పటికీ.. ఒకరికి తీవ్రమైన నొప్పి అనిపిస్తే, మరొకరు అదే గాయాన్ని తక్కువ నొప్పితోనే భరిస్తారు. అలాగే ఒకరు త్వరగా కోలుకుంటే, మరొకరికి పూర్తిగా కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. గాయం తీవ్రత ఒక్కటే నొప్పిని, కోలుకునే వేగాన్ని నిర్ణయించదని నిపుణులు చెబుతున్నారు. మెదడు, నరాలు, జన్యువులు, వయసు, ఆరోగ్య పరిస్థితులు, ఒత్తిడి, చికిత్స, పునరావాసం వంటి అనేక అంశాలు నొప్పి అనుభూతిని, రికవరీని ప్రభావితం చేస్తాయి. శరీరంలోని కణజాలం దెబ్బతిన్నప్పుడు నొప్పిని గుర్తించే ప్రత్యేక నరాల చివరలు స్పందిస్తాయి. వేడి, ఒత్తిడి లేదా కణజాలానికి జరిగిన నష్టం వంటి ప్రమాదకరమైన ఉద్దీపనలను ఇవి గుర్తించి, పరిధీయ నరాలు, వెన్నుపాము ద్వారా మెదడుకు సంకేతాలను పంపిస్తాయి. ఆ సంకేతాలను మెదడు విశ్లేషించి నొప్పిగా అనుభూతి చెందేలా చేస్తుంది. అయితే ఈ నొప్పి తీవ్రత కేవలం గాయం ఎంత పెద్దదన్నదానిపైనే ఆధారపడదు. జన్యువులు, వయసు, ఆరోగ్య పరిస్థితులు, ఒత్తిడి, భయం, గత అనుభవాలు, అంచనాలు, సామాజిక మద్దతు వంటి అంశాలు కూడా ప్రభావం చూపుతాయి.

**నొప్పి అంటే..**

నొప్పి అనేది కేవలం శరీరంలో కణజాలం దెబ్బతిన్నదానికి కొలమానం కాదు. ఇది శారీరక, మానసిక, సామాజిక అంశాల కలయికతో ఏర్పడే వ్యక్తిగత అనుభవం. అందుకే ఒకే రకమైన గాయం ఉన్న ఇద్దరు వ్యక్తులు పూర్తిగా భిన్నమైన స్థాయిలో నొప్పిని అనుభవిస్తారు. నొప్పి ప్రధానంగా వివిధ విధానాల్లో కనిపిస్తుంది. కణజాలం దెబ్బతినడం లేదా వాపు కారణంగా వచ్చే నొప్పిని నోసిసెప్టివ్ పెయిన్ అంటారు. నరాల వ్యవస్థకు నష్టం కలిగినప్పుడు వచ్చే నొప్పిని న్యూరోపాథిక్ పెయిన్ అంటారు. స్పష్టమైన కణజాల లేదా నరాల నష్టం లేకపోయినా నొప్పిని ప్రాసెస్ చేసే విధానంలో మార్పుల వల్ల కలిగే నొప్పిని నోసిప్లాస్టిక్ పెయిన్గా పేర్కొంటారు. నొప్పిని ఎంత తీవ్రంగా అనుభవిస్తామన్నదానిలో నాడీ వ్యవస్థ, జన్యువులు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. నొప్పి సంకేతాలను నియంత్రించే అనేక రసాయనాలు, రిసెప్టర్లు, నాడీ మార్గాలు శరీరంలో ఉంటాయి. వీటి స్పందనలో వ్యక్తుల మధ్య జన్యుపరమైన తేడాలు ఉంటాయి. నరాల చివరల సున్నితత్వం, హార్మోన్లు, శరీరంలోని వివిధ రసాయనాల ప్రభావం మారడం వల్ల కూడా ఒకే గాయానికి ఇద్దరు



వ్యక్తులు భిన్నంగా స్పందిస్తారు.

**వయస్సు, ఇప్పటికే ఉన్న ఆరోగ్య సమస్యలు..**

వయసు, ఇప్పటికే ఉన్న ఆరోగ్య సమస్యలు కూడా నొప్పి, రికవరీపై ప్రభావం చూపుతాయి. మధుమేహం, ఆస్టియోపోరోసిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి దీర్ఘకాలిక సమస్యలు ఉన్నవారు గాయానికి ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులతో పోలిస్తే భిన్నంగా స్పందిస్తారు. ముఖ్యంగా మధుమేహం కారణంగా ఎక్కువ కాలం రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉంటే పరిధీయ నరాలు దెబ్బతినే అవకాశం ఉంటుంది. దీనివల్ల నొప్పి, తిమ్మిరి, జలదరింపు లేదా స్పర్శ, వేడి, నొప్పిని గుర్తించే సామర్థ్యం తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. నొప్పి తక్కువగా ఉందని గాయం కూడా చిన్నదే అని భావించడం సరికాదు. నరాల స్పందన తగ్గిపోయిన వ్యక్తికి తీవ్రమైన గాయం అయినప్పటికీ పెద్దగా నొప్పి అనిపించదు. మరోవైపు బయటకు కనిపించే గాయం చిన్నదిగా ఉన్నప్పటికీ కొంతమందికి తీవ్రమైన నొప్పి ఉంటుంది. ఒకేలా కనిపించే రెండు గాయాల వల్ల శరీరం లోపల జరిగే నష్టం కూడా వేర్వేరుగా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో సూక్ష్మస్థాయిలో జరిగిన నష్టం వెంటనే సాధారణ పరీక్షల్లో కనిపించదు. రక్తనాళాలకు నష్టం, శరీరంలోని కొన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరా తగ్గడం, అంతర్గత రక్తస్రావం లేదా అధిక రక్తనష్టం వంటి అంశాలు గాయం తర్వాత పరిస్థితి ఎలా మారుతుందన్నదానిపై ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా తలకు గాయం అయినప్పుడు బయటకు కనిపించే గాయం తీవ్రతను బట్టి లోపల పరిస్థితిని అంచనా వేయడం సాధ్యం కాదు.

**తలకు గాయం అయితే..**

తలకు గాయం అయినప్పుడు నొప్పి ఎంత ఉందన్నదానికంటే వైద్య సహాయం ఎంత త్వరగా అందిందన్నది కూడా చాలా ముఖ్యం. మెదడు గాయాల్లో రక్తస్రావం, వాపు, గాయాలు లేదా మెదడు పనితీరును ప్రభావితం చేసే ఇతర మార్పులు సంభవిస్తాయి. కొన్ని లక్షణాలు వెంటనే కనిపించవు. లేదా కొంత సమయం తర్వాత మరింత స్పష్టంగా మారుతాయి. అందువల్ల తలకు గాయం అయిన తర్వాత పరిస్థితిని నిర్లక్ష్యం చేయకుండా అవసరమైతే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలి. గాయం స్వభావం, తీవ్రతను బట్టి చికిత్స మారుతుంది. కొన్ని మెదడు గాయాల్లో రక్తస్రావం లేదా మెదడుపై ఒత్తిడి పెరగడం వంటి పరిస్థితులు ఉంటే అత్యవసర చికిత్స లేదా శస్త్రచికిత్స అవసరం అవుతుంది. ముఖ్యంగా తీవ్రమైన తల గాయాల్లో చికిత్స ఆలస్యం కాకుండా చూడటం కీలకం. సమయానికి వైద్య సహాయం, సరైన చికిత్స, పునరావాసం రికవరీపై ప్రభావం చూపుతాయి. నొప్పి అనుభూతిలో ఒత్తిడి, భయం, మానసిక స్థితి కూడా పాత్ర పోషిస్తాయి. ఒక వ్యక్తి గాయం గురించి ఎంత భయపడుతున్నాడు, గతంలో అలాంటి నొప్పిని ఎలా అనుభవించాడు, ప్రస్తుతం ఎంత ఒత్తిడిలో ఉన్నాడు, గాయం తర్వాత ఏం జరుగుతుందనే అంచనాలు ఎలా ఉన్నాయి వంటి అంశాలు నొప్పి అనుభూతిని ప్రభావితం చేస్తాయి. అయితే దీని అర్థం నొప్పి కేవలం మనసులోనే ఉందని కాదు. నొప్పిని గుర్తించడం, నియంత్రించడం, అనుభవించడం వంటి ప్రక్రియల్లో మెదడు కీలక పాత్ర పోషిస్తుంది.

**సామాజిక మద్దతు అవసరం..**

మానసిక పరిస్థితి చికిత్స, ఫిజియోథెరపీ, మందుల వినియోగం, పునరావాస కార్యక్రమాలను వ్యక్తి ఎంతవరకు పాటిస్తాడన్న దానిపైనా ప్రభావం చూపిస్తాయి. ఎక్కువ కాలం కొనసాగే గాయాల నుంచి కోలుకునే సమయంలో కుటుంబ సభ్యులు, స్నేహితుల నుంచి లభించే సామాజిక మద్దతు కూడా ముఖ్యమైనదిగా మారుతుంది. గాయం మానిపోవడం మాత్రమే రికవరీకి పూర్తి అర్థం కాదు. శరీరానికి రక్తం, ఆక్సిజన్ సరఫరా, నరాల నష్టం, ఇప్పటికే ఉన్న ఆరోగ్య సమస్యలు, చికిత్స ప్రారంభమైన సమయం, పునరావాసం, నిద్ర, మానసిక ఆరోగ్యం, కుటుంబం నుంచి లభించే సహకారం వంటి అనేక అంశాలు కోలుకునే వేగాన్ని నిర్ణయిస్తాయి. ముఖ్యంగా మోస్తరు నుంచి తీవ్రమైన మెదడు గాయాల తర్వాత కొందరికి శారీరక లేదా మానసిక నైపుణ్యాలను తిరిగి నేర్చుకోవాల్సిన అవసరం వస్తుంది. డిప్రెషన్, నిద్ర సమస్యలు, దీర్ఘకాలిక తలనొప్పులు వంటి సమస్యలకు కూడా చికిత్స అవసరం అవుతుంది.

**మద్యం తీసుకుంటే..**

తలకు గాయం అయిన తర్వాత మద్యం తీసుకోవడం మరో సమస్యను కలిగిస్తుంది. మద్యం ప్రవర్తన, మానసిక స్థితి, చైతన్యంపై ప్రభావం చూపడం వల్ల నాడీ సంబంధిత లక్షణాలను సరిగ్గా గుర్తించడం కష్టమవుతుంది. అందువల్ల తలకు గాయం అయిన వ్యక్తిలో స్పృహ లేదా ప్రవర్తనలో మార్పులను కేవలం మద్యం ప్రభావంగా భావించి నిర్లక్ష్యం చేయకూడదు. గాయం తర్వాత నొప్పి కొనసాగుతున్నా, క్రమంగా పెరుగుతున్నా లేదా కారణం స్పష్టంగా తెలియకపోయినా వైద్యులను సంప్రదించడం అవసరం. ముఖ్యంగా తలకు గాయం అయిన తర్వాత స్పృహ కోల్పోవడం, గందరగోళం, పదేపదే వాంతులు, ఫిట్స్, శరీరంలో బలహీనత లేదా తిమ్మిరి, తీవ్రమవుతున్న తలనొప్పి, మాట్లాడటంలో ఇబ్బంది, అసాధారణ ప్రవర్తన లేదా ఎక్కువగా నిద్రపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. నొప్పి శరీరం పంపే హెచ్చరిక సంకేతమే కానీ అది గాయం తీవ్రతను కొలిచే కచ్చితమైన మీటర్ కాదు. మెదడు, నరాలు, జన్యువులు, వయసు, ఆరోగ్య పరిస్థితులు, మానసిక స్థితి, చికిత్స, పునరావాసం వంటి అనేక అంశాలు ఒక వ్యక్తికి ఎంత నొప్పి అనిపిస్తుంది, ఎంత వేగంగా కోలుకుంటాడు అనే విషయాలను ప్రభావితం చేస్తాయి. అందుకే ఒకే రకమైన గాయం అయినప్పటికీ ఇద్దరి అనుభవాలు, రికవరీ వేగం పూర్తిగా భిన్నంగా ఉంటాయి. అలాగే తీవ్రమైన నొప్పి అంటే తప్పనిసరిగా ఎక్కువ నష్టం అని, నొప్పి తక్కువగా ఉంటే గాయం చిన్నదేనని భావించడం సరికాదు.

# బరువు తగ్గేందుకు ఎలాంటి ఆహారాలను తినాలి కేలరీలను లెక్కించాలా

బరువు తగ్గేందుకు చాలామంది కేలరీలను లెక్కించడం, ఆహారం పరిమాణాన్ని తగ్గించడం, ఆకలిని నియంత్రించడం వంటి పద్ధతులను అనుసరిస్తుంటారు. అయితే వీటికి భిన్నంగా ఆహారంలో ఎలాంటి పదార్థాలను ఎంచుకుంటున్నామన్నదే కీలకమని తాజా అధ్యయనం సూచిస్తోంది. తక్కువ కొవ్వు, పూర్తిగా మొక్కల ఆధారిత ఆహారం తీసుకోవడం ద్వారా కేలరీలను ప్రత్యేకంగా లెక్కించాల్సిన అవసరం లేకుండానే వాటి వినియోగాన్ని తగ్గించుకోవడంతో పాటు బరువును నియంత్రించుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. 16 వారాల పాటు సాగిన క్లినికల్ ట్రయల్లో అధిక బరువు ఉన్న పెద్దలను పరిశీలించారు. ఇందులో ఒక వర్గానికి పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, పప్పు ధాన్యాలపై ఆధారపడిన తక్కువ కొవ్వు శాకాహార ఆహారాన్ని అందించారు. మరో వర్గం తమ సాధారణ ఆహారపు అలవాట్లను కొనసాగించింది. ముఖ్యంగా ఏ వర్గానికీ కేలరీల పరిమితిని విధించలేదు. ఎంత ఆహారం తినాలో కూడా నిర్దేశించలేదు.

**శాకాహారం తింటే..**


అధ్యయనంలో తక్కువ కొవ్వు శాకాహార ఆహారం తీసుకున్నవారు రోజుకు సగటున 357 కేలరీలు తక్కువగా తీసుకున్నట్లు గుర్తించారు. అయినప్పటికీ వారు తినే ఆహారం మొత్తం బరువులో గణనీయమైన మార్పు కనిపించలేదు. అంటే ఆహారం పరిమాణం పెద్దగా తగ్గించకుండానే కేలరీల వినియోగం తగ్గిం ది. దీనికి ప్రధాన కారణం ఎనర్జీ డెన్సిటీ అని పరిశోధకులు పేర్కొన్నారు. అంటే ఒక గ్రాము ఆహారంలో ఎన్ని కేలరీలు ఉన్నాయన్నది. కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు వంటి మొక్కల ఆధారిత ఆహారాల్లో నీరు,వినియోగం తక్కువగా ఉంటుంది.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక



# కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ నిరసన
## కార్యక్రమాల షెడ్యూల్ విడుదల

పార్టీ పరంగా సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 8వరకు ఉండే కార్యక్రమాలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 1 నుండి 8 వరకు కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. సెప్టెంబర్ 1న తెలంగాణ భవన్‌లో ఒక లోగోని ఆవిష్కరించి కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఛార్జ్‌షీట్ నమోదు చేస్తూ ప్రజలకు విడుదల చేస్తాం. సెప్టెంబర్ 2న ఆరు గ్యారంటీల వైఫల్యాలపై నియోజకవర్గ కేంద్రాల్లో ఎక్కడికక్కడ ధర్నాలు, బాకీ కార్డులను పంచడం, 420 ఫీట్ల ఫ్లెక్సీని ప్రదర్శన చేస్తమన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ 3న వ్యవసాయ విధ్వంసంపై, 22 ఏ కింద నిషేధిత జాబితా కింద పెట్టిన వ్యవసాయ భూములను నీటిపారుదల రంగం, విద్యుత్, యూరియా, గ్రామీణ ప్రాం



తాల్లో రైతు బీమా కొరకు రైతు సదస్సులు, హైదరాబాద్, అర్బన్‌ప్రాంతాల్లో ఎక్కడికక్క ధర్నాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 4న వృద్ధులు, వికలాంగులు, మహిళలతో సదస్సులు, మహిళలకు రూ.2500 ఇస్తామని ఇవ్వకపోవడం, కేసీఆర్ కిట్ బంద్ చేయడం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌కు మంగళం పాడటం, తులం బంగారం పూర్తిగా ఎగ్గొట్టే కార్యక్రమాలను ఎత్తి చూపుతూ వంటావార్పు ఉంటదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 5న విద్యార్థులు, యువత ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అమలు కోసం నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు, సెప్టెంబర్ 6న ఆదిలాబాద్‌లో సీసీఐ, సింగరేణి ప్రాంత 12 నియోజకవర్గాల్లో నిరసన సదస్సులు, తాగునీరు, వీధి దీపాలు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బస్తీ దవాఖాన సాధనకై ఆటోల ర్యాలీ, పల్లెల విధ్వంసం, పడకేసిన పారిశుధ్యానికి నిరసనగా గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు ఉంటాయన్నారు. అలాగే సెప్టెం బర్ 7న అన్ని జిల్లా , మండల ప్రజావాణి కేంద్రాలలో 420 హామీల అమలుపై వినతి పత్రాల సమర్పణ ఉంటుందన్నారు. సెప్టెంబం 8న 7 రోజుల కార్యక్రమాలపై ప్రెస్ మీట్, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నిరసన కార్యక్రమాలకు సంఘీభావం తెలపడం జరుగుతుందని వెల్లడించారు.

## నీటి కుంటలతోనే భూగర్భ జలాల పెంపు
# కలెక్టర్ రాజార్షి షా



**నార్నూర్ :** నీటి కుంటల నిర్మాణంతో భూగర్భ జలాలను పెంపొదించుకోవచ్చని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం గుంజాల గ్రామంలో వాటర్ సెడ్ నాబార్డ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి కుంట ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ గార్డెన్ ను పరిశీలించారుఅనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నీటి కుంటల ఏర్పాటుతో భూగర్భ జలాలు పెంపొందించి రెండు పంటల దిగుబడిని పొందవచ్చని రైతులకు సూచించారు. నీతి అయోగ్‌లో భాగంగా నార్నూర్ ను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిందేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కిచెన్ గార్డ్ ఏర్పాటుచేసిన పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్ఞానేశ్వర్. తహసీల్దార్ జాడి రాజా లింగం, డీఎల్‌పీవో ప్రభాకర్, ఎంపీడీవో పుల్లారావు, వాటర్ షెడ్ డీడీఎం రౌత్ ఆఫ్, వ్యవసాయ అధికారి ఆకాష్, ఎంఈవో మనోహర్, డీఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాధిక తది తరులున్నారు.

### వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో కనీస సౌకర్యాలు కరువు
## ఇబ్బంది పడుతున్న రోగులు



**వరంగల్:** వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కనీస సౌకర్యాలులేకపోవడంతో రోగులు, వారి తరపు బంధువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓ చిన్నారి నడుస్తుండగా సెలైన్ బాటిల్ పట్టుకొని ఓ మహిళ నడుస్తున్న దృశ్యం పరిస్థితికి అద్దంపడుతున్నది. స్టాండ్లు లేక సెలైన్ బాటిల్ గోడకు వేలాడదీయాల్సిన దుస్థితి కొనసాగుతున్నది. అలాగే ఫ్యాన్లు లేక రోగుల బంధువులు ఇంటి దగ్గర నుంచి ఛార్జింగ్ ఫ్యాన్లు తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వం అధికారులు ఇప్పటికైనా మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు.

### మాజీ మంత్రిహరీశ్ రావు
## హౌస్ అరెస్ట్



మాజీ మంత్రిహరీశ్‌రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. వరంగల్ జిల్లాలో జీవో 97 రద్దు చేయాలని నిరసనలు తెలుపుతున్న పాలిటెక్నిక్ విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న హరీశ్ రావును కోకాపేటలోని ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. కాగా, పాలిటెక్నిక్ పాలిట శాపంగా మారిన జీవో 97 రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు కొద్ది రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులను ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో కలిపేసేందుకు యత్నిస్తోందని విద్యార్థులు మండిపడ్డారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరసనలతో హోరెత్తిస్తున్నారు.

# మైనింగ్ ఏడీ బొజ్జ జయరాజ్
## ఇంట్లో ఏసీబీ దాడులు

**జయశంకర్ భూపాలపల్లి :** ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూగర్భ గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బొజ్జ జయరాజ్ ఇంటిపై వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో గురువారం ఉదయం నుంచి సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ లోని బోడుప్పల్, సూర్యాపేట, తాండూర్ లతో పాటు ఆయన పనిచేస్తున్న భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సహా మొత్తం 12 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేపట్టాయి.భూపాలపల్లి ఏడీ కార్యాలయంలో ప్రస్తుతం ఏసీబీ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహిస్తున్నారు. జయరాజ్ ఇటీవలే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. ములుగు, భూపాల



పల్లి జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న కొందరితో జయరాజ్ కుమ్మక్కయ్యారన్న ఆరోపణలు గతంలో అనేకసార్లు వెలువెత్తాయి. ఈ వ్యవహారంలో అక్రమంగా ఆస్తులు కూడబెట్టరా. అనే కోణంలో ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# దారుణం కన్న కొడుకు ముందే తల్లిపై లైంగిక దాడి
# మహిళ ప్రైవేటు పాట్స్ కోసిన దుండగులు

**మక్తల్ :** నిద్రిస్తున్న మహిళపై కన్న కొడుకు ముందే లైంగిక దాడి చేసి సదరు మహిళ ప్రైవేట్ పార్ట్స్ ను కోసి వేసిన ఘటన నారాయణపేట జిల్లా మక్తలపట్టణంలో గురువారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. వివరాల లోకి వెళితే..మక్తల్ పట్టణానికి చెందిన ఓ మహిళ గత కొన్ని సంవత్సర నుండి ఒంటరిగా తన 12 ఏండ్ల కొడుకుతో జీవనం కొనసాగిస్తున్నది. జీవనోపాధికోసం సదరు మహిళ పట్టణంలో నీ ప్రధాన కూడలి తోపాటు, బస్టాండ్ లో బిక్షాటన చేస్తూ జీవిస్తున్నది. గత 10సంవత్సరాలకు పైగా రాత్రి పూట మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం వద్ద తలదాచుకుంటున్నది.ఈ క్రమంలో గురువారం తెల్లవారు జామున ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం వద్ద నిద్రిస్తున్న తల్లి కొడుకుల దగ్గరకు వెళ్లి, తల్లిపై ఇద్దరు వ్యక్తులు లైంగిక దాడి చేయడానికి ప్రయత్నించిన క్రమంలో తల్లి కేకలు వేయడంతో



నిద్రస్తున్న మహిళా కుమారుడు లేచాడు. తల్లిపై దాడికి దిగిన ఇద్దరు వ్యక్తులను అడ్డుకొనే ప్రయత్నం చేసినా మద్యం మత్తులో ఉన్న ఆ ఇద్దరు వ్యక్తులు పిల్లవాడిపై దాడికి దిగడంతో భయంతో పరుగులు తీశాడు. ఇద్దరు వ్యక్తులు మహిళపై విచక్షణ రహితంగా లైంగిక దాడికి పాల్పడి అనంతరం మహిళ ప్రైవేట్ పాట్స్ ను కోసి వేసి వెళ్లిపోయారు. మహిళ రక్తపు మడుగులో పడిపోయినా దృశ్యాన్ని తెల్లవారు జామున మక్తల్ మినీస్టేడియం గ్రౌండ్‌లో వాకింగ్ కు వచ్చిన పట్టణ ప్రజలు గమనించి పోలీసులకు సమాచారమందించారు.

మక్తల్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బాధితురాలిని దవాఖానకు తరలిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీష్ రావు అరెస్ట్
## పోలీసు స్టేషన్ ఎదుట కార్యకర్తల ధర్నా

**వరంగల్ :** బీఆర్ఎస్ ఎల్పీఉప నేత తన్నీరు హరీష్ రావును మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌కుమార్‌తో పాటు పలువురిని హనుమకొండ సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ ఉద్యోగులకు హరీష్ రావు మద్దతు తెలిపారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం సమీపం లోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఆందోళనకు వెళుతున్నారనే సమాచారంతో లా అండ్ ఆర్డర్, టాస్క్‌ఫోర్స్, స్పెషల్ పార్టీ పోలీసులు చేరుకున్నారు.ఉద్యోగుల ధర్నాకు సంఘీభావం తెలిపిన తర్వాత హరీష్ రావును అరెస్ట్ చేసే ప్రయత్నం చేయగా, బీఆర్ఎస్ నేతలు,



కార్యకర్తలు అడ్డుకోవడంతో ఉద్రిక్త త వాతావరణం నెలకొంది. హరీష్ రావును సమీపంలోని సుబేదారి పోలీసు స్టేషన్ కు కాలినడకన తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు సుబేదారి పీఎస్ కు తరలివచ్చి స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు.

## తెలంగాణలో జనగణనకు గెజిట్ నోటిఫికేషన్




తెలంగాణలో జనగణన 2027కు సంబంధించి ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను మరోసారి ప్రచురించాలని ఆదేశించింది. ఈ మేరకు ఆగస్టు 29న తెలంగాణ గెజిట్‌లో నోటిఫికేషన్ ప్రచురించనున్నారు. జనగణన 2027లో భాగంగా ప్రజలకు సంబంధించిన మొత్తం 40 రకాల వివరాల సేకరణకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

**వ్యక్తిగత వివరాల నమోదు**

జనగణనలో భాగంగా ప్రతి వ్యక్తికి సంబంధించిన ప్రాథమిక వివరాలను సేకరించనున్నారు. ఇందులో పేరు, వయస్సు, లింగం, వైవాహిక స్థితి వంటి వివరాలు ఉంటాయి. అలాగే కులం, మతం, ఎస్సీ, ఎస్టీ తదితర వివరాలను కూడా నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. విద్యార్హతలు, ఉద్యోగం, వృత్తి తదితర వివరాలను కూడా జనగణనలో నమోదు చేయనున్నారు. ఒక వ్యక్తి ఏ రంగంలో పనిచేస్తున్నారు వారి వృత్తి ఏమిటి వంటి అంశాలను కూడా సేకరించనున్నారు.వలసల

**వివరాలపై ప్రత్యేక దృష్టి**

ప్రజల వలసలకు సంబంధించిన సమాచారాన్ని కూడా జనగణన 2027లో నమోదు చేయనున్నారు. వ్యక్తి పుట్టిన ప్రదేశం, ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారు, గతంలో ఎక్కడ నివసించారు వంటి వివరాలను సేకరించనున్నారు. బ్యాంక్ ఖాతాలు, మొబైల్ నంబర్ వంటి వివరాల సేకరణకు కూడా అవకాశం కల్పించారు. అదేవిధంగా ఆధార్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ వంటి గుర్తింపు పత్రాల వివరాలను నమోదు చేసే అవకాశం ఉంటుందని గెజిట్‌లో పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉందా లేదా అనే వివరాలను కూడా సేకరించాలని గెజిట్‌లో పేర్కొన్నారు.

### ఏఐసీసీ పరిధిలో కొండా సురేఖ ఎపిసోడ్
### ఏ నిర్ణయమైనా స్వాగతిస్తాం మహేశ్ గౌడ్

**నిజామాబాద్:** మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు.


## వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల వద్ద భారీగా
## పోలీసుల మోహరింపు బీఆర్ఎస్ నేతల హౌస్ అరెస్ట్



**వరంగల్ :** వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. జిల్లాలో జీవో 97 రద్దు చేయాలని నిరసనలు తెలుపుతున్న పాలిటెక్నిక్ విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు మాజీ మంత్రి హరీశ్ రావు వస్తున్న నేపథ్యంలో వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల దగ్గర పోలీసులు భారీగా మోహరించారు. కళాశాలకు వచ్చే విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి పంపిస్తున్నారు.4, 5 కంటే ఎక్కువగా కలిసి వచ్చే విద్యార్థులను అడ్డుకుంటున్నారు. అలాగే వరంగల్, హనుమకొండలో విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు.

ఇప్పటికే ప్రభు త్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలకు వచ్చిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డిని అడ్డుకుని అక్కడి నుంచి పంపించారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి
## ఎథిక్స్ కమిటీ నోటీసులు



I am to inform you that the Meeting of the Committee on Ethics will be held at 11:00 A.M. on Saturday, the 29th August, 2026 in the Committee Hall No.1, Assembly Buildings, Hyderabad to examine the matter referred by the House to the Committee on the unethical behavior of Sri Padi Kaushik Reddy, M.L.A., in the august House on 29.03.2026 against Sri Kadiyam Srihari, a Senior Member and to recommend further necessary action.

I am, therefore, to request you to make it convenient to attend the meeting.

Yours faithfully,
for Secretary to Legislature
Legislative Assembly


Copy to:
1. The Secretary to Legislature (Legislative Council), Telangana Legislative Council, Hyderabad.
2. The P.S. to Hon'ble Chairman, Telangana Legislative Council, Hyderabad. } For favour of information
3. The O.S.D. to Hon'ble Speaker, Telangana Legislative Assembly, Hyderabad.
4. The Special Commissioner, Information and Public Relations, ... with a request to give wide publicity in the Print and Electronic



**హుజురాబాద్:** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి ఎథిక్స్ కమిటీ నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై చేసిన వ్యాఖ్యలపై ఈ నెల ఆగస్ట్ 29న అసెంబ్లీ కమిటీ హాల్--1లో ఉదయం 11 గంటలకు ఎథిక్స్ కమిటీ భేటీ కానున్నది. కౌశిక్ రెడ్డిపై వచ్చిన ఫిర్యాదుపై కమిటీ విచారించనున్నది. కాగా, 'ఎథిక్స్ కమిటీ పేరిట కాంగ్రెస్ సర్కార్ ప్రతిపక్షంపై కక్ష సాధింపునకు పాల్పడుతున్నది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని బలిచేసేందుకు కుట్రలు చేస్తున్నది' అని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు.'నిండు శాసనసభలో బడివే, పండబెట్టి తొక్కుతా, బట్టలూడదీసి కొడుతా, మా దగ్గర కండలు తిరిగినోళ్లున్నరు.. బొర్ల వేసి కొడ్తం.. అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, 'అరేయ్ తోలు తీస్తా, బయట తిరుగనివ్వను' అని దానం నాగేందర్, 'పరికత్తులు లేస్తే మీ తల లు తెగుతయ్.. కత్తులతో కోలాటమా డుతా' అని మందుల సామేల్ బెదిరింపులు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ అసభ్య సైగలు ఎథిక్స్ కమిటీ కిందికి రావా అని సూటిగా ప్రశ్నించారు.వారు మాట్లాడిన మాటలు, చేసిన చేష్టల వీడియోలు చూపుతూ ధ్వజమెత్తారు. కౌశిక్‌రెడ్డి ప్రవర్తనపై చర్చించి చర్యల సిఫార్సుకు ఈ నెల 29న ఎథిక్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటుచేసినట్టు నోటీసు వచ్చిందని, అయితే కౌశిక్ వ్యవహారాన్ని సిఫార్సు చేసిన సమయంలో ఎథిక్స్ కమిటీ మనుగడలో లేదని తెలిపారు. అసలు కమిటీ లేనప్పుడు ఆ వ్యవహారాన్ని ఎలా రెఫర్ చేస్తారని ప్రశ్నించారు. దీనిని బట్టి కక్ష సాధింపు చర్యగా అర్థమవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పనిచేసిన కడియం శ్రీహరి అదే ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని కౌశి క్ ఆక్షేపించారని తెలిపారు.

# కేటీఆర్‌కు మరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం
## జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీకి రావాలని పిలుపు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం అందింది. హర్యానాలోని ప్రముఖ ఓ.పీ. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీకి విచ్చేసి విద్యార్థులు, అధ్యాపకులతో సంభాషిం చడంతో పాటు వారిని ఉద్దేశించి 'డిస్టింగ్విష్డ్ పబ్లిక్ లెక్చర్' ఇవ్వాలని యూనివర్సిటీ కేటీఆర్‌ను ఆహ్వానించింది. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ (డాక్టర్) సి. రాజ్ కుమార్ ఈ మేరకు కేటీఆర్‌కు ప్రత్యేకంగా లేఖ రాశారు. కేటీఆర్ రాక, ఆయన ఆలోచనలు, ప్రసంగం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తి, ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు. కేటీఆర్‌కు అనుకూలమైన తేదీ, సమయాన్ని బట్టి సెప్టెంబర్, అక్టోబర్ 2026లో కార్యక్రమాన్ని నిర్వహించే



ందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలి పారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన భారత్‌లోనే తొలి రాజ్యాంగ మ్యూజియం, రైట్స్ అండ్ ఫ్రీడమ్స్ అకాడ మీని సందర్శించాలని కూడా కేటీఆర్‌ను ఆహ్వానించారు.భారత రాజ్యాంగం ఆమో దానికి 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఏర్పా టు చేసిన ఈ రాజ్యాంగ మ్యూజియంలో రాజ్యాంగ నిర్మాణ సమయంలో ఎదురైన పోరాటాలు, సవాళ్లు, రాజ్యాంగ నిర్మాతల కృషిని ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. 2009లో స్థాపించిన ఓ.పీ. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ ప్రస్తుతం దేశంలోని ప్రముఖ బహుళ విభాగాల, పరిశోధనాధారిత విద్యా సంస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఇక్కడ 16 వేల మందికిపైగా విద్యార్థులు, 1,100 మందికి పైగా పూర్తిస్థాయి అధ్యాపకులు ఉన్నారు. 50కి పైగా దేశాలకు చెందిన అధ్యాపకులు, 160 దేశాలకు చెందిన విద్యార్థులతో అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిన ఈ విశ్వవిద్యాలయం, ప్రపంచవ్యాప్తంగా 80 దేశాల్లోని 600కుపైగా ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యాలు కలిగి ఉంది.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.